జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు : 14



2 లో..

మట్టి వినాయకులను పూజించండి

# మున్సిపాలిటీలో చేపట్టిన తాగునీటి పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలి

**ఎస్.డి.ఎఫ్ ద్వారా చేపట్టిన 109 కోట్ల రూపాయల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలి**
**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ ఆగస్టు 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)

: నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులను ఈ డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం తదితర అంశాలపై మున్సిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అమృత్ పథకం కింద సుమారు 56 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు

...మిగతా 2లో



2 లో..

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృత ప్రచారం కల్పించండి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

## పోక్సో కేసులో నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష

**నల్గొండ జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పు**

నల్గొండ ఆగస్టు 26(ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో కేసులో తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంను కోర్టు దోషిగా నిర్ధారించింది. నిందితుడికి 51 ఏళ్ల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి రోజా రమణి తీర్పు ఇచ్చింది. అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ ఎస్టీ కేసులో పదేళ్ళు, సెక్షన్ 506(మైనర్ బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ న్యాయమూర్తి సంచలన తీర్పు వెల్లడించింది.

## గట్టుప్పల్ లో హాస్టల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

2 లో..

**వసతి గృహంలో వసతుల పరిశీలన**
**నిర్మాణంలో ఉన్న పీహెచ్సీ భవనం పరిశీలన**





## రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు ఆలస్యం.. రైతుల ఆగ్రహం

వార్త 9లో

# మట్టి వినాయకులను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి

**రాష్ట్ర రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి**





**నల్గొండ ఆగస్టు 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు 4100 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ వాతావరణ కాలుష్యం కాకుండా మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ సమతుల్యంతో పాటు, వినాయకులను నిమజ్జనం చేసే చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల అన్ని రకాలుగా హానికరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## అండర్ 14 బాస్కెట్ బాల్ జాతీయ జట్టుకు ఎంపికైన యశస్విని

నాంపల్లి,ఆగస్టు,26(ప్రజాజ్యోతి):మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన శీలం యశస్విని అండర్ - 14 బాస్కెట్ బాల్ జాతీయ జట్టుకు ఎంపికైనారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన అండర్ 14 బాస్కెట్ బాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అనుసంధానంగా జాతీయస్థాయి ఎంపికలో ఆమె ఈ ఘనత సాధించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యశస్విని మట్టిలో మాణిక్యమై మెరిసి జాతీయస్థాయిలో ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమె తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు, పలువురు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాన్ని జాతీయస్థాయిలో నలుమూల వ్యాప్తించేలా చాటింపు చెప్పిన ఘనత అన్నారు.భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు.



# మున్సిపాలిటీలో చేపట్టిన తాగునీటి పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



అందించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ట్యాంకులకు సోర్స్ నుండి నీరు అందించేందుకుగాను అవసరమయ్యే అదనపు నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు వెంటనే



చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీలో 109 కోట్ల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, మురికి కాలువల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులతో చెప్పారు. ఒకవేళ నిధులు సరిపోనట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే రాత్రి, పగలు పనులు నిర్వహించి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇకపై ఈ పనులపై ప్రతి మంగళవారం తాను సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. చందనపల్లి బయోమైనింగ్ డంపింగ్ యార్డ్ ను త్వరితగతిన శుభ్రం చేయించాలని ఆదేశించారు. నల్గొండ మున్సిపలిటీ లోని అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంట్లో యజమానితో పాటు, కిరాయిదారుకు వేరువేరుగా తడి చెత్త, పొడి చెత్త బుట్టలను సరఫరా చేయాలని, ఇందుకుగాను ఎక్కువ చెత్తబుట్టలను కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. వార్డుల వారిగా వార్డు అధికారులు ఇంటి నెంబర్ రాసి చెత్తబుట్టలను సరఫరా చేయాలని చెప్పారు. అంతకుముందు మంత్రి మున్సిపాలిటీలో ఆయా విభాగాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిఇ లు కార్తీక్, అశోక్ ,శ్రీధర్ రెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, అసిం బాబా, ఏసీపీ కృష్ణవేణి, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించండి

**శనివారం వరకు దరఖాస్తులు స్వీకరించండి**

**అన్ని ఎంపీడీవో, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో**

**ఎన్ ఎఫ్ బి ఎస్ పై ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయండి**

**గ్రామ సమాఖ్యలతో సమావేశం నిర్వహించండి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఆగస్టు 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద నల్గొండ జిల్లాలో 3500 మందికి లబ్ధి చేకూర్చవచ్చని, ఇందుకుగాను అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం గురించి అందరూ తెలుసుకునే విధంగా తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే గ్రామ సంఘాలతో సమావేశం నిర్వహించి పథకం వివరాలను వెల్లడించి చనిపోయిన కుటుంబ పెద్ద కుటుంబం నుండి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి స్థాయిలో మంగళవారమే (26.8.2025) జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ప్రెస్ నోట్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 2070 దరఖాస్తులు రావడం జరిగిందని, జిల్లాలో ఏప్రిల్,1,2017 నుండి చనిపోయిన వారు చాలామంది ఉంటారని, మరోసారి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి జాగ్రత్తగా నివేదికలు పంపించాలన్నారు. గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన 3500 లక్ష్యం చేరుకునే విధంగా అధికారులు దరఖాస్తులను స్వీకరించాలని, వచ్చిన దరఖాస్తులన్నింటిని తహసిల్దార్లు పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోల కు సమర్పించాలని, ఆర్డీవోలు ఆన్లైన్లో డిఆర్ఓ కు సమర్పించాలని ఆదేశించారు.

# గట్టుప్పల్ లో హాస్టల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వసతి గృహంలో వసతుల పరిశీలన**

**నిర్మాణంలో ఉన్న పీహెచ్సీ భవనం పరిశీలన**

**నల్లగొండ ఆగస్టు 26, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహాన్ని నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం కలెక్టర్ గట్టుప్పల్ మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను కాంట్రాక్టర్ను ఆదేశించారు. అనంతరం గిరిజన వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గృహంలో పరిశుభ్రత చదువు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు కు అందుతున్న భోజన సౌకర్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రాములు, ఎంపీడీవో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 3 నుండి మండల స్థాయి క్రీడలు. ఎంఈఓ




**తుర్కపల్లి మండలం, ఆగస్టు 26(ప్రజా జ్యోతి)**

సెప్టెంబర్ మూడు నుండి మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ మాలతి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో సెప్టెంబర్ 3,4 తేదీల్లో 69వ పాఠశాల క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14 ,17 బాల బాలికల విభాగాల్లో కబడ్డీ ,కోకో, వాలీబాల్టిక్స్ నిర్వహించబడుతుందని, అండర్ 14 విభాగానికి చెందిన బాల బాలికలు 1-1-2012 తర్వాత అండర్ 17 విభాగానికి చెందిన బాల బాలికలు 1-1-2009 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. అండర్ 14 అండర్ 17 బాలురకు సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహిస్తున్నట్టు తెలిపారు? ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి ,రమేష్ రెడ్డి ,సంధ్య పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**చింతలపాలెం, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):**

రైతులు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశాంక్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2025%-%26 సంవత్సరానికి గాను వివిధ రకాల పనిముట్లు చింతలపాలెం మండలానికి కేటాయించబడ్డాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న, సన్నకారు రైతులకు (5 ఎకరాల లోపు భూమి ఉన్న వారికి) 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని. మండలానికి మొత్తం 11 రకాల పనిముట్లు అందుబాటులో ఉన్నాయని. అందులో చేతితో లేదా బ్యాటరీతో మందు కొట్టే పంపులు 156, పవర్/త్రైవాన్ స్ప్రేయర్లు 25, రొటొవెటర్లు 7, సీడ్ ఫెర్టిలైజర్ డ్రిల్ 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్లు 2, పవర్ టిల్లర్లు 2, మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం 1, గడ్డి కట్టే యంత్రాలు 3, ట్రాక్టర్ పనిముట్లు 11, పొలం గట్లు చెక్కే యంత్రాలు 2 ఉన్నాయని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. రైతులు సెప్టెంబర్ 6 లోగా తమ దరఖాస్తులను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాక్టర్ పనిముట్లకు దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్ సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ముందుగా దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, రైతులు చెల్లించవలసిన డీడీ వివరాలు తర్వాత తెలియజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శశాంక్ తెలిపారు.



# నూతనటెక్నాలజీ సహాయంతో నానో యూరియా తయారీ






**-నానో యూరియాతో అధిక దిగుబడులు**

**-మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు**

**ప్రజా జ్యోతి ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**

నూతన టెక్నాలజీ సహాయంతో నానో యూరియా ను తయారుచేసినట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి ఉంగరాజు అన్నారు అదేవిధంగా నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. దీని గురించి మండల వ్యవసాయ అధికారి బుంగరాజు మాట్లాడుతూ నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే నత్రజని ఎరువు దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి .నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుంది.పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుంది. సాంప్రదాయ యూరియా వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుంది.భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలిగిస్తుంది.అదేవిధంగా సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది.నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరం.పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారు.అదేవిధంగా పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతే ఉపయోగపడుతుంది. అదేవిధంగా పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తాయి.వరి పంటకు నాటు వేసిన 20 నుండి 25 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500 మిలీ నానో యూరియా పిచికారి చేసుకోవాలి అలాగే 45 నుండి 50 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500 ఎంల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలని పేర్కొన్నారు.ఇప్పుడు కొత్తగా వచ్చిన నానో యూరియా చాలా రకాల పురుగుమందుల్లో, తెగుల్ల మందులో కూడా ఒకసారి చెక్ చేసుకుని కలుపుకొని స్ప్రే చేసుకోవచ్చు. రైతు పిచికారి చేయటానికి ముందుగా నానో యూరియాను అలాగే పురుగు లేదా తెగుళ్ళ మందులు కొద్దిగా ఒక బకెట్ లో కలుపుకొని చెక్ చేసుకుని రెండూ కలిపిన ద్రావణం 2 నిమిషాల తరువాత కూడా విరిగిపోకుండా ఉంటే వాటితో కలిపి పిచికారి చేసుకోవచ్చు. దీనివలన రైతుకు నానో యూరియా పిచికారి ఖర్చు కూడా తగ్గిపోతుందిఇప్పుడు కొత్తగా వచ్చిన నానో యూరియా చాలా రకాల పురుగుమందుల్లో, తెగుల్ల మందులో కూడా ఒకసారి చెక్ చేసుకుని కలుపుకొని స్ప్రే చేసుకోవచ్చు. రైతు పిచికారి చేయటానికి ముందుగా నానో యూరియాను అలాగే పురుగు లేదా తెగుళ్ళ మందులు కొద్దిగా ఒక బకెట్ లో కలుపుకొని చెక్ చేసుకుని రెండూ కలిపిన ద్రావణం 2 నిమిషాల తరువాత కూడా విరిగిపోకుండా ఉంటే వాటితో కలిపి పిచికారి చేసుకోవచ్చు. దీనివలన రైతుకు నానో యూరియా పిచికారి ఖర్చు కూడా తగ్గిపోతుంది అని తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియా అందేది ఎప్పుడు???

**యూరియా కోసం రైతుల తిప్పలు**

**పోలీసుల పహారా నడుమ యూరియా సరఫరా**

**రోజంతా పడిగాకులు కాసిన అందని యూరియా**

**యూరియా కోసం మునగాల సొసైటీ పై ఎగబడ్డ రైతులు**

**మునగాల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని యూరియా కోసం రైతులు సొసైటీ పై ఎగబడ్డా బడ్డ యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా సరఫరా చేసేందుకు సొసైటీ దగ్గర పోలీసులను ఏర్పాటుచేసి యూరియా సరఫరా చేస్తున్నారు. రోజంతా నిలబడ్డ సరిపడా యూరియా దొరకకపోవడంతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై చిన్న చూపు చూస్తుందని రైతులకు సరిపడే యూరియా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటం సరైన పద్ధతి కాదని రైతులు వాపోతున్నారు. రైతుని రాజును చేస్తామన్న ప్రభుత్వాలు ఇలా రోడ్లపై నిలబెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోలీసుల పహారా నడుమ యూరియా సరఫరా చేయాల్సిన పరిస్థితి పై రైతులు ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడుతున్నారు.

## అవసరం ఉన్న వరకు మాత్రమే యూరియా తీసుకెళ్లాలి




ప్రస్తుతం అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలి. వచ్చే వారంలో మనకు సమృద్ధిగా యూరియా వస్తుంది, కాబట్టి రైతులు ఆందోళన చెందవద్దు. ప్రస్తుత వర్షాకాలం పరిస్థితులలో ఎకరానికి అరబస్తా చొప్పున మాత్రమే యూరియా వాడాల్సిందిగా, అలాగే నానో యూరియాను పై పాటుగా పిచికారి చే చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.
మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు.



# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఎమ్మెల్యే మందుల సామెల్

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**తుంగతుర్తి, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కల్పిస్తూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరలో ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న ఆస్పత్రి బిల్లులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ తో మాట్లాడి బిల్లులు మంజూరు చేపిస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రుణమాఫీ, గృహ లక్ష్మీ, మహాలక్ష్మి పథకాలను అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, డి ఎచ్ వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షురాలు, సత్తమ్మ, సావిత్రమ్మ, దేవాలయ చైర్మన్ సంజీవ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరు కొప్పుల నరేష్ , ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్,సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, కొమ్ము జోహార్, పొన్నాల సృజన్, జిల్లా నాయకులు దాసరి శ్రీను,కలకోట్ల మల్లేష్, సంకినేని రమేష్,మంగళపల్లి నాగరాజు,ఆస్పత్రి సిబ్బంది, ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

# ఫిట్నెస్, డ్యూటీ పట్ల పోలీసు నిబద్ధతతో పని చేయాలి..!

## రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా డిఎస్పీ కే.రాజశేఖర్ రాజు





మిర్యాలగూడ, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ): పోలీస్ సిబ్బంది వృత్తి పట్ల, శారీరక సామర్థ్యం పట్ల శ్రద్ధ, నిబద్ధత కలిగి ఉండాలన్నారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు. సాధారణ తనిఖీలలో భాగంగా మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది డిఎస్పి కి పరేడ్ సెల్యూట్ చేశారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ బాక్సులను పరిశీలించారు. విధి నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంత ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది వివరాలపై, కేసుల నమోదు, పరిష్కారంపై ఆరా తీశారు. గణేష్ నవరాత్రులు, రాబోయే ఎన్నికల బందోబస్తు విధి విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం మొక్కల సంరక్షణ గురించి చెబుతూ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిఐపి నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు ఎం లక్ష్మయ్య, సైదులు, ఏఎస్ఐ రాములు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి గణపతిలనే పూజిద్దాం



**ఆత్మకూర్ ఎం ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ మండల కేంద్రంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులచే మట్టి విగ్రహాలు తయారుచేసి పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలనే పూజించాలని పాఠశాల ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి అన్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి సూర్య రజిత వైష్ణవి విజయ లావణ్య నాగరాణి గౌతమి మెహరాజ్ నాగలక్ష్మి మౌనిక అశ్విని ఉమా స్వప్న అఖిల తదితరులు పాల్గొన్నారు..

# దుబ్బాక రాంమల్లేష్ జ్ఞాపకార్ధంగా అన్నదానం

**నార్కట్ పల్లి, ఆగస్టు 26( ప్రజా జ్యోతి):**



మాజీ ఉపసర్పంచ్, దుబ్బాక రామ్మల్లేష్ భార్య కళమ్మ బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 362 రోజున అన్నదానం చేశారు, ఈ సందర్భంగాదుబ్బాక కళమ్మ మాట్లాడుతూ.. నా భర్త నార్కెట్ పల్లి ప్రజలకు తను గడిపినరోజులు ప్రజల వద్దనే గడిపాడని ఎంతో మందికి సహాయ చేశారన్నారు . అన్నదానం రూపంలో మరోసారి నిరుపేదల ఆకలి రూపంలో వెలిగినందుకు మా కుటుంబం మొత్తానికి ఎంతో సంతోషాన్ని కలిగించిది, మనం స్వచ్ఛంద సంస్థ కి ధన్యవాదములు.మా రాం మల్లేష్ మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాడు, ఆలా ఉండానికి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసాడు.ఈ కార్యక్రమంలో తల్లి దుబ్బాక అంజమ్మ,కొడుకు దుబ్బాక అరుణ్,తమ్ముళ్లు మరదళ్లు శ్రీధర్-పావని, నరేష్-రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్ పై నుంచి పడి వ్యక్తి మృతి

**గుండాల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**



గుండాల మండలం అంబాల గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులోని నేరేడుమెట్ కు చెందిన చీర బాలరాజు (53) రెండు రోజుల క్రితం హైదరాబాదు నుండి బస్సులో మోత్కూరుకు వచ్చాడు.. అక్కడ నుండి ఆత్మకూర్ (యం) మండలం పారుపల్లి గ్రామంలో మృతుడి అత్తగారి బావి వద్ద మైసమ్మ పండగకు అంబాల శివారు నుండి కాలినడకన వెళ్తున్నాడు...అంబాల - మోదుబావిగూడెం వెళ్లే దారి మధ్యలో బిక్కేరు వాగుపై ఉన్న చెక్ డ్యాం పైనుండి ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందారు... చుట్టుప్రక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.. పోలీసులు మృతదేహాన్ని పంచనామా చేసి ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, మృతుడి కుమారుడు చీర నర్సింహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తేజంరెడ్డి తెలిపారు.

# న్యాయవాదుల రక్షణ ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి



కోదాడ టౌన్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకి దాడులు పెరిగిపోతున్నాయని, వారిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య లు డిమాండ్ చేశారు. కూకట్పల్లి లో న్యాయవాది శ్రీకాంత్ పై దాడికి నిరసనగా మంగళవారం కోదాడ కోర్టు లో న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి కోర్టులో పనిచేస్తున్న న్యాయవాది శ్రీకాంత్ ఒక సివిల్ దావాలో గెలిచి ఇల్లు ఖాళీ చేయించడానికి,కోర్టు ఆర్డర్ ను అమలు చేయడానికి వెళితే అతడితో పాటు కోర్టు సిబ్బందిపై దాడికిపాల్పడడ ందారుణమన్నారఈచర్యన్యాయవాదులకు,న్యాయవ్యవస్థ కు మచ్చ అన్నారు.శ్రీకాంత్ పై దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇలాంటి దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని,వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తేవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరావు,కోదూరు వెంకటేశ్వరరావు,బండారు రమేష్ బాబు, కరీం,హుస్సేన్, చలం,నవీన్,కానుగు మురళి, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, రంజాన్ పాషా,రంగారావు,శరత్ బాబు,ఈదుల కృష్ణయ్య,గట్ల నర్సింహారావు,ఎం వీ ఎస్ శాస్త్రీ, చింతకుంట్ల రామిరెడ్డి,యశ్వంత్ రామారావు, బెల్లంకొండ గోవర్ధన్,హేమలత, శ్రీధర్,పాషా,బాలయ్య,రియాజ్,తాటి మురళి,మంద వెంకటేశ్వర్లు, శరత్,మల్లిఖార్జున్, భీమయ్య, సంధ్య,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడే మేలు - తహశీల్దార్ సురేందర్ రెడ్డి

చింతలపాలెం, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):

పర్యావరణహితంగా తయారు చేయబడిన మట్టి వినాయకుడే మేలు అని చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి వేడుకల సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా తహశీల్దార్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మట్టి విగ్రహాలను మండల ప్రజలకు పంపిణీ చేశారు. పర్యావరణ హితంగా మట్టి విగ్రహాలను ఇంటికి తీసుకెళ్లి వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని సూచించారు. రసాయనాల మిశ్రమంతో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమని, కాబట్టి మట్టి విగ్రహాలనే వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబ ప్రయోజన పథకాన్ని వినియోగించుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ మందడి. రామదుర్గారెడ్డి**

హాలియా,ఆగస్టు26(ప్రజా జ్యోతి) :

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సాయం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హాలియా మున్సిపల్ కమిషనర్ మందడి.రామ దుర్గా రెడ్డి తెలిపారు.జాతీయ కుటుంబ భద్రత పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్ద మృతి చెందినట్లయితే ప్రభుత్వం రూ.20 వేలు ఆర్థిక సాయం



అందిస్తుందన్నారు.పథకానికి అర్హత పొందాలంటే మృతుని వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండి ఏప్రిల్ 2017 తరువాత మృతి చెంది ఉండాలన్నారు. ఇందుకుగాను మృతి చెందిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,బ్యాంక్ అకౌంట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,చరవాణి నంబర్ జిరాక్స్ పత్రాలు దరఖాస్తు ఫారం కు జత పరచి అర్హత కలిగిన కుటుంబాలు మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లకు 29.08.2025 వరకు ప్రజలు అందజేసి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురి కావద్దు

**కృష్ణారెడ్డి భువనగిరి భువనగిరి డివిజన్ ఆర్డీవో**



భువనగిరి,ఆగస్ట్ 26(ప్రజాజ్యోతి)గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రాంనగర్ లో,అమ్మకు భరోసా కార్యక్ర మంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా, మొదటి కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణీ శరణ్య తో మాట్లాడారు.సమయానికి భోజనం చేయాలని, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే "పోషకాహారం కిట్ "ను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి,తహసీల్దార్ అంజిరెడ్డి,ఏఎన్ఎమ్ ప్రేమలత,ఆశావర్కర్ ఇందిరా, అంగన్వాడీ టీచర్ సరోజ, రాంనగర్ కు చెందిన గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని చిన్నారి మృతి

మల్లేపల్లి, ఆగస్టు 26, ( ప్రజా జ్యోతి)టీ కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ,బాపూజీ నగర్ కు చెందిన పీట్ల అక్షర తండ్రి రాజా వయస్సు (3) సంవత్సరములు చిన్నారి స్కూలుకు వెళ్లడానికి తన నాన్నమ్మ తో కలిసి తన గ్రామంలోని కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి 167 రోడ్డు ప్రక్కన నిలబడి ఉండగా దేవరకొండ నుండి కొండమల్లేపల్లి వైపు వెళుతున్న బొలెరో వాహనం నెంబర్ టీ. జి 07 యూ 4578 అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న పీట్ల అక్షరకు బలంగా ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం అవ్వగా చికిత్స నిమిత్తం దేవరకొండ హాస్పిటల్ కి తరలించగా



మార్గమధ్యంలో చనిపోయినట్టు చిన్నారి అక్షర తాతయ్య చిన్న వెంకులు తెలిపారు.పీట్ల రాజా-సంధ్య కూతురు అక్షర మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. చిన్నారి తాతయ్య చిన్న వెంకులు ఫిర్యాదు మేరకు ఢీకొన్న బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు.

# మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రజలంతా భాగస్వామ్యం అవ్వాలి




హుజూర్ నగర్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)

గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు ప్రజలంతా భాగస్వామ్యం అవ్వాలని హుజూర్నగర్ ఎస్ఐ బండి మోహన్ బాబు మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి మాదకద్రవ్యాలు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ వద్దు, మన ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో అవగాహన పోస్టర్ ను ఎస్ ఐ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో గంజాయి మరియు మాదకద్రవ్యాల వాడకం ఒక భయంకరమైన సమస్యగా మారింది. డ్రగ్స్ ఒకసారి అలవాటు అయితే అది చదువు, ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుంది. ఈ సమస్యను ఎదుర్కోవడంలో కేవలం పోలీస్ వ్యవస్థ మాత్రమే కాదు, సమాజం అంతా %-% విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసికట్టుగా ముందుకు రావాలి. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, టౌన్ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ పట్టణ కమిటీ సభ్యులు, గోల్ని రాము, రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, జడ సాయి, కె. సాయి,జడ గోపి,చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే ప్రతిష్టిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం : ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్

ఆలేరు, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్ పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సీసీ విభాగం ఆధ్వర్యంలోమంగళవారం ఏకో గణేశ మట్టి వినాయక అవగాహన కార్యక్రమం లో భాగంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పడుతుందని, ఫలితంగా నీరు కలుషితం అవుతుందని ఆయన వివరించారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి వినాయకులనే పూజించాలని, పిఒపీ విగ్రహాలను వాడకూడదని కోరారు. మట్టి వినాయకులు ముద్దు, పిఒపీ వద్దు అంటూ ఎన్సీసీ కాడెట్లు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్రస్వామి, రెడ్డిపల్లి సైదులు, జ్యోతుల పరమేశ్వర్, జిట్టబోయిన సైదులు, శంకర్ రెడ్డి, మేఘరాజు, స్వర్ణలత, హేమలత, జ్ఞానప్రసూన, కవిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**హుజూర్ నగర్ , ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):**



న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్ పై దుండగులు దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యగా అభివర్ణించారు. చట్ట పరిధిలో చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గం అన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు న్యాయవాదులు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు వట్టికూటి అంజయ్య, కమతం నాగార్జున, ఉదారి యాదగిరి, నాగేష్ రాథోడ్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, చనగాని మహేష్, బుడిగె నరేష్, అడవి రాములు, రామినేని వెంకటేష్, కుక్కడపు సైదులు, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, దాసరి మోహన్, కుక్కడపు నరసింహారావు, జుట్టుకొండ సంధ్య, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, మంత్రి ప్రగడ నరసింహారావు, నాగపాష తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**వలిగొండ ఆగస్టు 26 ప్రజా జ్యోతి ప్రతినిధి**

: మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగళ్ల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 42 వేల రూపాయల చెక్కును మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం నాయకులు పులిపల్పుల రాములు,షేక్ రసూల్,ఆకుల మల్లేశం,ఏనుగుల నర్సింహ,కాడిగళ్ళ రవి,బందారపు నర్సింహ,అంబాల ఊషయ్య,ఇంజమూరి శివయ్య,సాదుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా సూదగాని హరికృష్ణ గౌడ్



**గుండాల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**

జాతీయ మానవహక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా గుండాల మండలానికి చెందిన సూదగాని హరికృష్ణ గౌడ్ నియమిస్తూ జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు యం.డి యాసీన్ (అడ్వకేట్) రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా జితేందర్ రెడ్డి, పవన్, సాయి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

ఆలేరు, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీయుత సి డి ఎం ఏ , జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్) ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 12 గంటలకు ఆలేరు మున్సిపాలిటీలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రజలు పర్యావరణ హితం కోసం పౌరులు మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని మట్టి వినాయకులను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ బి.జగన్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి -ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**మునగాల ఆగస్టు 26 ప్రజా జ్యోతి):-**



మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధులు (మలేరియా డెంగు) అరికట్టడానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై నిలువ ఉన్న మురికి నీరు ,ఇళ్లల్లో వాడుకున్న నీరు వీధులలోకి రావడం వల్ల,రోడ్లపై నీళ్లు నిలువ ఉండి దానివల్ల దోమలు ఈగలు సంఖ్య అధికం కావడం వల్ల అవి మనుషులకు కొట్టడం వలన అనేకమంది జ్వర బారిన పడుతున్నారని , కావున వీటన్నిటికీ ఒకటే పరిష్కారం మార్గమని ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇండ్లలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, ఇంకుడు గుంతని ఏర్పాటు చేసుకోవడం వల్ల జాతీయ ఉపాధి హామీ పథకం కింద 6000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని, ఈ విధంగా చేసుకోవడం వల్ల నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకిపోవడం వలన భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇండ్లలో ఇంకుడుగుంటను ఏర్పాటు చేసుకోవాలని గ్రామసభలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ నరేష్, ఏపీవో శైలజ, పంచాయతీరాజ్ ఏఈ వసంత, కార్యదర్శి, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామ నాయకులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య ,మాతంగి బసవయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మాలోతు మహేష్ నాయక్, కోల ఆంజనేయులు, కోల ఉపేందర్, కోలా శ్రీరాములు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవడంలో విఫలం

**తుంగతుర్తి, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలు వచ్చిన నిర్మించి ఏళ్ల గడుస్తున్న ఇంతవరకు వినియోగంలోకి తీసుకురావడంలో అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ధ్వజమెత్తారు. ఆ మహనీయుని పేరుతో నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ.. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కు వినతి పత్రం సమర్పించి మాట్లాడారు . కోటి రూపాయల వ్యయంతో నిర్మించినటువంటి అంబేద్కర్ భవనం ఆర్భాటంగా ప్రారంభించారని, కానీ... నేడు అది నిరుపయోగంగా ఉందని అన్నారు. అట్టి భవనానికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించలేదని అన్నారు.ప్రహరీ లేక వృధాగా ఉన్నదని అన్నారు. అధికారులు వెంటనే అట్టి భవనానికి సరైన వసతులు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దళితుల అభివృద్ధి కొరకు నిర్మించినటువంటి అంబేద్కర్ భవనాన్ని సద్వినియోగ పర్చాలన్నారు. సాయిబాబా వెంట బీజేవైఎం జిల్లా నాయకులు బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం పార్టీ ఏ జెండా...

**వెంపటి గ్రామంలో ఇంటింటి సర్వే చేసిన సిపిఎం నాయకులు**

**ఇందిరమ్మ ఇండ్ల పంపకాలలో అర్హత కలిగిన లబ్ధిదారులకు అన్యాయం**

**కొలిశెట్టి యాదగిరిరావు ... సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు .**

**తుంగతుర్తి, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సిపిఎం పార్టీ పోరు బాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పిన నిజమైన లబ్దిదారులకు ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు సంబంధించిన వారికి మాత్రమే ఇళ్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. దీని ద్వారా నిజమైన అర్హత కలిగిన పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ వారికి నచ్చిన వాళ్లకు అర్హత లేకున్నా ఇళ్లను ఇచ్చి నిర్మాణం చేపడుతున్నారని ఇల్లు రాని కడు పేదలు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంపటి గ్రామంలో జరిపిన సర్వేలో పూర్తిగా ఇల్లు లేకుండా కూలిన గోడలు రేకులతో నిర్మించిన ఇండ్లకు అవకాశం కల్పించలేదని అన్నారు. అర్హత కలిగిన వారికి వృద్ధాప్య పింఛన్లు గాని వితంతు పింఛన్లు గాని వికలాంగుల పింఛన్లు రాక బాధపడుతున్నారని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజా వైద్యశాలలో డాక్టర్ ఉన్న ఏఎన్ఎంలున్న అనారోగ్యానికి గురైన ప్రజలకు కనీస వసతులు లేక, మందులు లేకపోవడంతో ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి వైద్యం చేసుకుంటున్నారని దీనిపై అధికారులు దృష్టి పెట్టి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి కడు నిరుపేదలకు అన్ని వసతులను కల్పించే దాంట్లో శ్రద్ధ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ , గ్రామ శాఖ కార్యదర్శి జాజుగల్ల ముత్తయ్య, గోవిందా చారి, యాదగిరి,ముత్తయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల సమస్య లు పరిష్కరించాలని తహశీల్దార్ కి వినతి

-గత 5 నెలలు గా కమిషన్ అందడం లేదు

కోదాడ ,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి తీగల అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం కోదాడ మండలం డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోదాడ తహశీల్దార్ షేక్ వాజిద్ అలీ కు డీలర్ల సంఘం కోదాడ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ ,డిల్లరు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా ప్రభుత్వం తమ కు రావాల్సిన కమిషన్ చెల్లించడం లేదన్నారు. కమీషన్ ఇవ్వక పోవడంతో రేషన్ డీలర్ల జీవితాలు గడవడం భారంగా మారిందన్నారు. కమిషన్ కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రేషన్ పంపిణీ కేంద్రాల నిర్వహణ భారంగా మారిందన్నారు.అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించ లేక పోతున్నామన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్ల ను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కోదాడ మండలంలో డీలర్లు హరి కిరణ్ రాజేష్ మురళీధర్ వీరబాబు రామ్మూర్తి పాల్గొన్నారు.

## కొలనుపాక లో ఆరుట్ల రాంచంద్ర రెడ్డి వర్ధంతి సభ




ఆలేరు, ఆగస్టు 26(ప్రజా జ్యోతి) :

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సిపిఐ నాయకుడు ఆరుట్ల రాంచంద్ర రెడ్డి గారి 40నెలభై వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించి, రాంచంద్ర రెడ్డి గారి సేవలను స్మరించుకున్నారు.గ్రామ శాఖ కార్యదర్శి పున్నబోయిన రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరుట్ల కుటుంబ సభ్యులు సుశీలదేవి, శ్రీకాంత్ రెడ్డి, మమత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శులు చౌడబోయిన కనకయ్య, మారుపాక వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు గుర్రం రాజమణి, నాయకులు జల్లి రాములు, మాటూరి జనమ్మ, పోతు బాలయ్య, పేరపు రాములు, చౌడబోయిన పరశురాములు, గిరాబోయిన స్వామి, పోతు ప్రవీణ్, జంగా సరళ, పిట్టల శ్రీదేవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, దడిగి ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీశరత్ చంద్ర పవార్

నిడమనూరు, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):

నూతన పోలీస్ స్టేషన్ ను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం సాయంత్రం సందర్శించారు . మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పోలీస్ స్టేషన్ భవనం చాలా విశాలవంతంగా ఉన్నాయని హర్షం



వ్యక్తంచేశారు .అదేవిధంగా నల్లగొండ ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, లాయర్ ఉన్నం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కి కలిసి పూల మొక్కతో స్వాగతం పలికారు.వారి వెంట డిఎస్పీరాజశేఖర్ రాజు, సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సురేష్ , ముంగి శివ మారయ్య,కోండాశ్రీనివాస్ రెడ్డి,చెరక శ్రీను, మోసాల శ్రీను,పోలే రవి ,రూపని కృష్ణయ్య, మహమ్మద్ జానీ పాషా ,సిరిశాల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ,సిబ్బంది, పాల్గొన్నారు.



## నిరుపయోగంగా బస్టాండ్ ప్రయాణికులకు తప్పని తిప్పలు

గరిడేపల్లి,ఆగస్టు 26(ప్రజా జ్యోతి):



నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ని ఉపయోగంలోకి తెచ్చి ప్రయాణికుల తిప్పలు తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బస్టాండ్ నిర్మించిన,ఆర్టీసీ సంస్థ పట్టించుకోకపోవడం వలన నేడు శిధిలావస్థకు చేరిందని వెంటనే మరమ్మత్తు చేసి ప్రయాణికులకు అందుబాటులో తీసుకురావాలని కోరారు.పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సులు ఆపడం వలన ట్రాఫిక్ జామ్ అయి ఆక్సిడెంట్ జరుగుతున్నాయని దీనివలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్ ను వేరే వాళ్ళ కబ్జా చేయక ముందే దానిని ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని,ప్రయాణికులు బయట బస్సులు ఎక్కి దిగటం వలన ఎండకు,వానకు ఇబ్బంది పడుతున్నారని,అదే బస్టాండ్ అయితే ఈ రకమైన ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.ఆర్టీసి అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది,బస్టాండ్లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే మునుముందు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం ఎస్సైకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు,కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు,పంగ గోవిందు, గోధుమల ఈశ్వర చారి,ముండ్ల కోటయ్య,షేక్ పీర్ సాహెబ్,వేషాల ఆంజనేయులు,ఈదయ్య,నాగచారి,నందిపాటి కాశయ్య,ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పంగా సైదులు,మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

గరిడేపల్లి,ఆగస్టు 26,(ప్రజా జ్యోతి):

మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడుదామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.ప్రసన్న కుమారి అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో పుడమి నాయకులు,పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) విగ్రహాలను నదులు, చెరువులు,కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం పెరుగుతుందని,చేపలు,జలచర ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తాయన్నారు.పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి.



వలిగొండ ఆగస్టు26 ప్రజాజ్యోతి ప్రతినిధి:

గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్టికారం తీసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వరకట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అమ్మ భరోసా లో భాగంగా సంగె%శ%కు చెందిన గర్భిణి స్త్రీ గంగవరపు భావాని ఇంటికి వెళ్లి ఆయన తగు సూచనలు చేసి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా, విద్యా ప్రగతికి ఉపాధ్యాయుల కృషి శ్లాఘనీయం : అధికారులు

ఆలేరు, ఆగస్టు 26(ప్రజా జ్యోతి) :ఆలేరు పట్టణములో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ( ఎం ఎల్ టిఎల్ఎంఎస్) కార్యక్రమం మంగళవారం వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ మేళాను తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మండల విద్యాధికారి శ్రీమతి ఎర్ర లక్ష్మీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్వయంగా సిద్ధం చేసిన టీఎల్ఎంలు చాలా చక్కగా ఉన్నాయి. వీటిని ఉపయోగించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు మరింత ప్రావీణ్యం సంపాదిస్తారు అన్నారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే పాత్ర ఉపాధ్యాయులదే. పిల్లలకు విద్య, విలువలు నేర్పి ఉంది అని కొనియాడారు.

# విద్యాభివృద్ధి జరిగితే... వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది...!

**సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన**

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**దామరచర్ల కేజీబీవీ లో నూతన కళాశాల భవనం ప్రారంభం**







**దామరచర్ల, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ):**

విద్య అభివృద్ధి జరిగిన నాడు వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే గురుకులలలో కాస్మోటిక్ చార్జీలు,మెస్ చార్జీలు పెంచారని అన్నారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకువస్తున్నారు. మన నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ నిధుల నుండి ప్రభుత్వ గురుకులాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇదే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు తెలిపి అనుమతి పొందామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సామాజికవేత్తలు, పారిశ్రామికవేత్తల సహాయ సహకారాలతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని ప్రతి విద్యార్థి చదువుకొని ప్రతిభను కనపరచాలని, మిర్యాలగూడ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.జవహర్లాల్, ఎంపీడీవో మంగతాయారు, ఎంఈఓ బాలాజీ నాయక్, కేజీబీవీ ఎస్ ఓ కవిత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శ్రీనివాస్, కందుల నరసింహారెడ్డి, గాలం వెంకన్న యాదవ్, ధీరవత్ రవితేజ,చందాల సదానందం, ఎస్.కె గని, బారెడ్డి గోవిందరెడ్డి, కేపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మండపాల ఏర్పాట్లు




**నాగార్జునసాగర్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు మంగళవారం హిల్ కాలనీ,పైలన్ కాలనీలలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపాల ఏర్పాట్లు ముమ్మురంగా జరుగుతున్నాయి,ఇప్పటికే పోలీస్ శాఖ వారి సూచనలు సలహాలు నిబంధనలుకూడా తెలియపరిచారు,పైలాన్ కాలనీ హిల్ కాలనీలలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహి ంచేందుకు ఏర్పాట్లల్లో భాగంగా మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరము



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**

ర్యాగింగ్ చేయడం చట్ట రీత్యా నేరము అని, ఎవరైనా ర్యాగింగ్ చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని జూనియర్ కాలేజీలు, అలాగే దేశముఖిలోని సెయింట్ మెరిస్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో జాతీయ అంటి ర్యాగింగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-180-5522, ఎమర్జెన్సీ నెంబర్ 100/112 లకు, ఫోన్ చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, రమేశ్, పోలీసు కానిస్టేబుల్ సాయి కుమార్, నరేశ్, సరస్వతీ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ నాయకుడికి మహిళా సమాఖ్య నివాళి

హుజూర్ నగర్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి): ప్రజా ఉద్యమ నాయకుడు, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి మంగళవారం హుజూర్ నగర్ జంగిడి సెంటర్ లో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఆయన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి జీవితం పోరాటం నిబద్ధత నేటి తరానికి మార్గదర్శకం అని ఆమె తెలిపారు. సుధాకర్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజా సమస్యలపై పోరాడి, వామపక్ష ఉద్యమాలకు బలమైన పునాది వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు దేవరం సుజాత, సోమ గాని లక్ష్మమ్మ, సింగం పుల్లమ్మ, సోమ గాని వెంకటమ్మ, సీతమ్మ, వడ్లానపు పుల్లమ్మ, అరుణ, మంగమ్మ, లక్ష్మమ్మ, ఎస్ కే ఆశ, నాగమణి, ఫాతిమా, రేణుక, లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి .. ఎస్సై. క్రాంతి కుమార్

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని నార్కట్ పల్లి పట్టణ ఎస్సై డి. క్రాంతి కుమార్ యాదవ్ కోరారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న కందగట్ల శ్రీనివాస్ ప్రొఫెషనల్ కొరియర్ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల ను ఎస్సై డి క్రాంతి కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి భాస్కరరావు, గర్దాసు వెంకటేశ్వర్లు, సంపత్, గట్టు అశోక్, అన్నపూర్ణ, యాదగిరి, పసునూరి శ్రీనివాస్, బండారు శ్రీనివాసులు, దేవరశెట్టి నారాయణ, బాసెట్టి శ్రీనివాసులు, బిళ్ళ గండి శ్రీకాంత్, సంపత్ ఇడుపుల బిక్షమయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.



# వైటిపిఎస్ లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**-సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్**

**దామరచర్ల, ఆగస్టు 26,( ప్రజాజ్యోతి ):**

మండలంలోని వీర్లపాలెం లో వద్ద ప్రతిష్టాత్మకంగా నెలకొల్పబడుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో దామరచర్ల మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ దామరచర్ల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో వైటిపిఎస్ ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు దామరచర్ల వ్యాప్తంగా ఉన్న ప్రజల అభిప్రాయం సేకరణ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ప్లాంట్ లో సుమారు 30 వేల మంది శాశ్వత ఉద్యోగులు నియమించే అవకాశాలు ఉన్నందున స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క చొరవ తో 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఇదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు జమ్ముల కోటయ్య,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దీరావత్ లింగా నాయక్, సీనియర్ సిపిఐ నాయకులు భాగం శేషయ్య,కొమ్ము రాజేష్, శుద్ధబోయిన రాములు, రామ్మూర్తి,వర్మ,సాయి, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు ఆలస్యం.. రైతుల ఆగ్రహం

### ప్రాజెక్టు మంజూరు అయితే నీళ్లు ఇలా వస్తాయి..

### ప్రాజెక్టు కోసం సర్వే పూర్తి చేసిన రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి బృందం

### ఇప్పటికే ఎమ్మెల్యే, మంత్రి, సంబంధిత శాఖకు సర్వే కాపీలు అందజేత

### టెక్నికల్, పరిపాలన అనుమతుల

### తర్వాతే డి పి ఆర్ సర్వే

### మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతున్న రైతు సంఘాలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి) :**

మూడు జిల్లాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన చర్లగూడెం ప్రాజెక్ట్, రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు ను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. మునుగోడు లోని ఫ్లోరిన్ పీడిత ప్రాంత ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు నిర్లక్ష్య ధోరణితో సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అవుతుండడంతో ఇప్పటికే ప్రజా ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతు సంఘాలు, రైతులు భారీ సదస్సు నిర్వహించి ప్రదర్శన చేశారు. రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు అయ్యేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. గత 11 ఏళ్ళ క్రితం ప్రారంభమైన చర్లగూడెం ప్రాజెక్టు పనులు నేటికీ నత్త నడకన నడుస్తుండడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఐదేళ్లలో పూర్తి కావలసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రభుత్వ, నాయకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా నేటికీ పూర్తి కాలేక పోయింది. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం లో ఉన్న చర్లగూడెం ప్రాజెక్టు పూర్తయినా యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీటి సౌకర్యం లభించని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రెండు మండలాలకు సాగునీటితో పాటు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలకు సాగునీటిని అందించే అవకాశం ఈ రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా లభిస్తుంది. ప్రస్తుతం సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీటిని అందించేందుకు వీలుగా రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సిపిఎం అనుబంధ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు మండల కేంద్రంలో భారీ ఎత్తున రైతులతో సదస్సు నిర్వహించారు. రైతు సంఘాల కోరిక మేరకు సదస్సులో రిటైర్డ్ ఇంజనీర్ల బృందం నాయకుడు ఇంద్రసేనారెడ్డి రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు నీటిని తీసుకుపోవచ్చునో వివరించే మ్యాపులను ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ రెండు మండలాలకు సాగునీరు అందాలంటే ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 1200 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని ఇంద్రసేనారెడ్డి సూచించారు. వెంటనే ఈ ప్రాజెక్టును మంజూరు చేస్తేనే చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు పనులు పూర్తయితాయని రైతులకు వివరించారు. దీనికి మరికొంత అదనపు బడ్జెట్ ను కేటాయిస్తే 2500 కోట్లు ఖర్చు అవుతాయని దీనితో హైదరాబాదుకు తాగునీటి సౌకర్యం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సాగునీటిని అందించవచ్చునని ఇంద్రసేనారెడ్డి వివరించారు. ఇప్పటికే సర్వే కాపీలను స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సాగునీటి మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, జలమండలి కార్యాలయంలోని చర్లగూడెం ప్రాజెక్టు ఈ ఎం సి ఇంజనీర్లకు అందజేశారు. తాజాగా ఈనెల 25న రాష్ట్ర జలమండలి కార్యాలయంలో రాచకొండ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కోసం ఇంద్రసేనారెడ్డి టెక్నికల్ సాంక్షన్ కోసం చర్లగూడెం ప్రాజెక్టు లో పనిచేస్తున్న ఈఎన్సి ఇంజనీర్లను నిలదీశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రజలు ఆందోళన చేస్తున్నారని, రైతులు మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని ఇంజనీర్లను నిలదీయడం కోస మెరుపు మారింది.

### రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు..

రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించాలంటే ప్రస్తుత చర్లగూడెం ప్రాజెక్టు నుంచి తూర్పు వైపు కొంత దూరం వెళ్లిన తర్వాత మొదటి లిఫ్టును ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అక్కడ నుంచి లోయపల్లి మీదుగా వావిళ్ళపల్లి పై భాగంలోని గుట్టల్లో 1. 4 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను ఏర్పాటు చేస్తారు. వాయిలపల్లి రిజర్వాయర్ నుంచే క్రింది భాగంలోని జనగాం మల్కచెరువు ద్వారా ఇతర తండాలకు అటు నుంచి మరిన్ని చెరువులకు ఒక కాలువను మళ్ళీ ఇస్తారు. మాయిళ్ళపల్లి రిజర్వాయర్ వద్ద రెండో లిఫ్టును ఏర్పాటు చేసి ఐదుదోనల తండా పై భాగంలో ఎత్తైన ప్రాంతం వరకు తీసుకువెళ్లి అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా నాగారం చెరువు, తంగడిపల్లి చెరువు, మేళ్లచెరువు, నవాబు చెరువుల మీదుగా నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీటిని అందిస్తారు. ఈ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సుమారు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు ఇంద్రసేనారెడ్డి బృందం అంచనా వేసింది. అలాగే ఈ ప్రాజెక్టును మరింత విస్తృత పరిచి రాచకొండలోని ఎత్తైన ప్రదేశం చేరుకున్న తర్వాత అక్కడ మరో రిజర్వాయర్ ను ఏర్పాటు చేస్తే మూడో లిఫ్టును ఏర్పాటు చేయాల్సి వస్తుంది. ఈ లిఫ్టు ఏర్పాటుతో రంగారెడ్డి జిల్లాలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు పలు ప్రాంతాలకు సాగునీటిని అందించే అవకాశం ఉంటుంది. అలాగే చౌటుప్పల్ మండలంలోని నాగారం చెరువుని రిజర్వాయర్ గా చేసుకొని అటు నుంచి హైదరాబాదుకు తాగునీటిని అందించే అవకాశం ఏర్పడుతుంది. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి చేయడానికి 2500 కోట్లు ఖర్చయ్యే అవకాశం ఉన్నట్టుగా ఇంజనీర్ల బృందం అంచనా వేసింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం పై మరింత ఒత్తిడి పెంచుతామని మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

# జాగు బంజారా సేన నల్గొండ జిల్లా సెక్రెటరీ, జనరల్ సెక్రెటరీ ఎన్నిక .

### సెక్రెటరీగా బాలు నాయక్

### జనరల్ సెక్రెటరీగా రత్నావతి డివోజి నాయక్

### నియామక పత్రాన్ని అందజేసిన జాగో బంజారా అధ్యక్షులు రవి నాయక్..



**దేవరకొండ,ఆగస్టు26(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన కార్యక్రమాన్ని హైదరాబాదులోని హయత్ నగర్ బంజారా భవన్ లో తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన అధ్యక్షుడు రత్నవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన బంజర అభివృద్ధి కోసం ప్రతి ఒక్క బజార్లు పనిచేస్తూ బంజారాభివృద్ధి కోసం పాటుపడాలని నల్గొండ జిల్లా సెక్రెటరీ, జనరల్ సెక్రెటరీ ని నియమించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన అధ్యక్షులు రత్నావత్ రవి నాయక్ చేతుల మీదుగా నల్గొండ జిల్లా సెక్రెటరీగా బాలు నాయక్,జనరల్ సెక్రెటరీగా రత్నావతి దేవోజి నాయక్ నీ నియమించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంజారా అభివృద్ధి కోసం పాటుపడాలని వారు ఆకాంక్షించారు అనంతరం సెక్రెటరీ బాల నాయక్ ,జనరల్ సెక్రెటరీ దేవజి నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో ఉన్న బంజారా ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రత్నావత్తు రవి నాయక్, స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్య రాజేష్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ సీత్య నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, ముఖ్య సలహాదారుడు వినోద్ నాయక్, సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జాగో బంజారా సభ్యులు బంజార్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**నాగార్జునసాగర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి ఎస్ఐ ముత్తయ్య అన్నారు, శనివారము నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాదక ద్రవ్యాలు సైబర్ నేరాలు,నిర్మూలన నిర్వహించిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి వారి జీవితాలను నాశనం చేసుకోకూడదని అన్నారు,ఈ సందర్భంగా విద్యార్థులకు సూచిం చిన అంశాలు,రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు, అత్యవ సర సమయంలో 100 సమాచారం,మహిళా నేరాల వేధింపులు ,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## మాజీ సర్పంచ్ అంగన్వాడీకి ఆట వస్తువులు అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పీలయపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అందేలా హరీష్ యాదవ్ 10,000 వేల సొంత నిధులతో అంగన్వాడీ విద్యార్థులకు ఆట వస్తువులు ఇతర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్యతో పాటు ఆటలపై మక్కువను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అంజిరెడ్డి, బుచ్చిరెడ్డి, పత్తి భిక్షపతి, ఫ్యాట చంద్ర శేఖర్, బింగి మహేష్, బాలనర్సింహ అంగన్వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.



## 31 జరిగే ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేయండి......

**మోతె ఆగస్టు 26( ప్రజా జ్యోతి )**




పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆగస్టు 31 వ తారీఖున కోదాడ నియోజకవర్గం లో ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్ లో జరగబోయే భారీ బహిరంగ సభకు,వృద్ధులు వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,బీడీ, చేనేత, గీత కార్మికులకు, అధిక సంఖ్యలో పాల్గొని విజయంతో చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మార్పుంగు రామంజన్ మాదిగ,మోతె మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బైరుపంగు విజయకుమార్ మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు బొర్రా సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల శ్రవణ్ మాదిగ, రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభ పద్ధతిలో మెరుగైన విద్య అందించాలి



మునగాల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):-

మునగాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టిఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన మెటీరియల్ అనగా విద్యార్థులకు సులభ పద్ధతిలో ఎలా విద్యాబుద్ధులు నేర్పాలి, అలాగే వారిలో దాగివున్న సృజనాత్మకతను ఎలా బయటకు తీయాలని ఉద్దేశంతో , అన్ని పాఠశాలలో ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తయారు చేయబడిన చార్టులు, రకరకాల పద్ధతిలో బోధన పరికరాలు, ఇంగ్లీష్ పదాల చార్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని విద్యార్థులు కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక తాసిల్దార్ సరిత మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యాభివృద్ధిలో నేర్పేట అందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, మూడు కాంప్లెక్స్ ల జిహెచ్ఎంలు రవికుమా,ర్ శోభన్ బాబు, నర్సిరెడ్డి, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు క్రిష్ణవేణి విద్యార్థుల ఎంపిక.

రామన్నపేట ఆగస్టు 26 ప్రజా జ్యోతి

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో



ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కబడ్డీలో అండర్ 17 విభాగంలో బి. చైత్ర, కె. వర్షిత , కె.శివ, పి. అక్షయ్, ఎస్. చరణ్, సి హెచ్ సందీప్ , ఖో ఖో విభాగంలో పి.భానుప్రకాష్, కె .శివ, వాలీబాల్ విభాగంలో ఎన్ అనుశ్రీ, అండర్ 14 కబడ్డీ విభాగంలో ఇ. శ్రీవిద్య, పి. నిశిత, బి.శశాంక్, ఎస్.వరుణ్, పి.మత్స్యగిరి, ఖో ఖో విభాగంలో మత్స్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు ప్రోత్సహించినా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం . ప్రవీణ్ కుమార్ ను, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



# సీజన్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండాలి ..కలెక్టర్ ఇలా త్రిపాఠి

మునుగోడు, ఆగస్టు, 26, (ప్రజా జ్యోతి)



సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాని జిల్లా కలెక్టర్ తనకి చేశారు గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం కోసం వస్తారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ అలాగే ఈ డి డి ,పరిశీలించారు. సీజనల్ వ్యాధుల తో వచ్చిన వారి మెరుగైన వైద్యం అందించాలని మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధుల రోగుల వివరాలు అడిగారు. తెలుసుకున్నారు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, అలాగే తప్పనిసరిగా ఈ డి డి క్యాలెండర్ ప్రదర్శించాలని, ఏ ఎన్ సి చెకప్ లు రెగ్యులర్ గా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తాసిల్దార్ నేలపట్ల నరేష్ , మండల అభివృద్ధి అధికారి జి. యుగంధర్ రెడ్డి,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ పాల్గొన్నారు

# గ్రామాలలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలి



మునగాల ఆగస్టు 24 ప్రజా జ్యోతి):-

మునగాల మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీరాజ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో మునగాల మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, విష జ్వరాలు పై ప్రతినిత్యం విచారణ జరపాలని ,గ్రామాలలో అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ,మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మండల స్థాయి అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష ఆదేశించారు. అనంతరం స్థానిక మోడల్ స్కూల్ లో ఉన్న వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అదేవిధంగా పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు పిల్లలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని వార్డెన్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,తాసిల్దార్ సరిత, ఎంపీఓ నరేష్ ,ఏపీవో శైలజ మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శిలు,మండల స్థాయి రెవెన్యూ శాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



రామన్నపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయ అవరణంలో యజ్ఞ ఫౌండేషన్ అధ్వర్యంలో 108 మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ సి.లాల్ బహుదూర్ చేతుల మీదుగా ప్రారంభించి, పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్ అధ్వర్యంలో ప్రతినిధులు మహేందర్ కుమార్, హరినాథ్, ఉదయ్ కిరణ్ , సాయి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అండర్ 14-17 క్రీడలు



బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14-17 బాలబాలికల క్రీడలు మంగళవారం ముగిశాయి. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం పొందాలన్నారు. క్రీడలు మానసిక శారీరక వికాసా న్ని ఎంతగానో పెంపొందిస్తాయన్నారు. అన్ని బహుమతులను తన సొంత ఖర్చుతో అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శోభారాణి, మనోహరి, వెంకటరత్నం ఇందిరా,షాహిన్, నరేష్, అశోక్,నాగు నాయక్, చారి తదితరులు పాల్గొన్నారు.



# కాపురానికి తీసుకెళ్లడం లేదని భర్త ఇంటి ఎదుట భార్య ధర్నా

**అక్కడే భోజనాలు చేసి నిరసన**

**పోలీసులు నచ్చచెప్పడంతో ధర్నా విరమించిన బాధితురాలు**

**నల్గొండ ఆగస్టు 26(ప్రజా జ్యోతి)**

కట్న కానుకలు దండిగా స్వీకరించిన ఓ భర్త పెళ్లయిన మూడు నెలలకే భార్యను వదిలించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. సూటిగా కారణాలు చెప్పకుండా. సూటిపోటి మాటలతో ఇబ్బందులు పెట్టి తల్లిగారింటికి వెళ్ళగొట్టారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమై. పలుమార్లు అల్లుడిని బ్రతిమలాడారు. తమ కూతురుని కాపురానికి తీసుకెళ్లాలని వేడుకున్నారు. అయినప్పటికీ అల్లుడు ససేమిరా వినకపోవడంతో. ఆవేదన చెంది.. పెద్ద మనుషులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగారు. అయినప్పటికీ అల్లుడులో మార్పు రాలేదు. కూతుర్ని కాపురానికి తీసుకెళ్లలేదు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు తీవ్రంగా దుఃఖిస్తుండగా ధైర్యం చేసిన అమ్మాయి తన భర్త కోసం న్యాయం కోసం సరాసరి తన భర్త ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. బంధువులతో కలిసి తనకు న్యాయం చేయాలంటూ వేడుకుంటుంది. వివరాల్లోకి వెళితే. త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన బాధిత వివాహితురాలు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ గల లకడాపురం సత్యనారాయణ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బాధితురాలు విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ పట్టణానికి చెందిన లకడాపురం సత్యనారాయణ కుమారుడు మహేందర్ తో తనకు ఆరునెలల క్రితం వివాహం జరిగిందని తెలిపింది. వివాహం జరిగిన రెండుమూడు నెలల నుండి తన అత్త సైదమ్మ, ఆడబిడ్డ శ్రీలత ల చెప్పుడు మాటలతో వివిధ కారణాలతో తన భర్త మహేందర్. తనను ఇబ్బందులకు గురిచేస్తూ కాపురానికి తీసుకెళ్లడం లేదని ఆవేదనతో తెలిపింది. ఈ విషయంపై త్రిపురారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించినట్లు తెలిపారు. అయితే ఇరుకుటుంబాల సభ్యుల వాదనలు విన్న పెద్దమనుషులు వివాహ సమయంలో తాము ఇచ్చిన బంగారు ఆభరణాలు, వరకట్నం తిరిగి ఇవ్వాలని తీర్మానించగా అవి ఇవ్వకుండా తనను కాపురానికి తీసుకెళ్లకుండా తన భర్త మహేందర్ తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి. తన జీవితంతో చెలగాటం ఆడుతున్న భర్త మహేందర్ అతని కుటుంబసభ్యులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

# యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**



**హాలియా,ఆగస్టు26(ప్రజా జ్యోతి) :**

రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ విమర్శించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పరిపాలనలో రైతులకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ప్రణాళిక బద్ధంగా రైతులకు కష్టాలు రాకుండా ముందస్తుగా పక్క రాష్ట్రాల నుండి యూరియా కొనుగోలు చేసి వ్యవసాయాన్ని పండుగల చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు పరిపాలన రైతుల కష్టాలను గాలి వదిలేసి హెలికాప్టర్ లో తిరుగుతూ యూరియా కొరతపై కుంటి సాకులు చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై సంబంధిత అధికారులతో ఏనాడు సమావేశాలు నిర్వహించి తెలుసుకున్న పాపాన పోలేదని ముందు చూపు లేక పోవడంతో రైతులు కష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ప్రభుత్వానికి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మాజీ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, ఊర్లగోండ వెంకటయ్య, పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, పగడోజు సైదాచారి, మాతంగి కాశయ్య, బొడ్డుపల్లి మురళి, గార్లపాడు ఎల్లయ్య, ధూపాటి మధుసూదన్ రాజు, శ్రీను పాల్గొన్నారు.

# వరద కాల్వ నిర్మించాలి

**రామన్నపేట ఆగస్టు. 26. ప్రజా జ్యోతి**

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించిన సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కార్యదర్శి మునుకుంట్ల. లెనిన్ లు మాట్లాడుతూ



సాకలికుంట నుండి హాస్పిటల్ వరకు వరద కాలువ నిర్మించి నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని, పట్టణ కేంద్రంలో చేతిపంపు బోర్లను పునరుద్ధరించి, మంచినీటి సమస్య పరిష్కరించాలని, మోకాళ్ళ సోమయ్య ఇంటి వద్ద మురికి కాలువ నిర్మించాలని. సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు. భావనల పెల్లి బాలరాజు . గొరిగే సోములు తరిగొప్పుల వెంకటరెడ్డి పల్లె లింగస్వామి సల్ల చిన్న రాజు నకిరేకంటి సురేష్. యటవిష్ణు దేవయ్య. తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతికే జై!

**-పీఓపీతో పోలిస్తే ఈ విగ్రహాలకే ఆదరణ**

**-వివిధ సైజుల్లో అందుబాటులో మట్టి ప్రతిమలు**

**-గతంతో పోలిస్తే పెరిగిన విక్రయం**

**నిడమానూరు,ఆగస్టు26(ప్రజాజ్యోతి):**

గణేష్ మహారాజ్ ను కొలిచేందుకు అంతా సిద్ధమయ్యారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం ఊరూవాడ మండలాలు సిద్ధమ య్యాయి. అయితే ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే పీఓపీ విగ్రహాలు కాకుండా మట్టితో చేసిన విగ్రహాలు ప్రతిష్ఠించాలని ప్రభుత్వంతో పాటు పర్యావరణ వేత్తలు చాన్నాళ్లుగా కోరుతున్నారు. దీంతో ఏటా ఈ తరహా విగ్రహాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యాన్ని పలు సంస్థలు భక్తులకు మట్టి విగ్ర హాలను ఉచితంగా పంపిణీ చేస్తుండడంతో ప్రజల్లో నూ ఆసక్తి పెరుగుతోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తొమ్మిది అడుగుల వరకు మట్టి విగ్రహాలను విక్రయ దారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను తెప్పించి ఇక్కడ విక్రయిస్తున్నారు. మూడున్నర అడుగుల ఎత్తు విగ్రహాలు పూర్తిగా మట్టితో తయారు చేయగా, తొమ్మిది అడుగుల వరకు మట్టితో తయా రుచేసిన విగ్రహాల్లో ఆధారం కోసం చెక్క ఫ్రేమ్లు, వెదురు, తాటి నార వినియోగించారు.



**-మండప నిర్వాహకుల ఆసక్తి**

ప్రభుత్వాలు, పర్యావరణహితుల ప్రచారంతో ఉత్స వాల నిర్వహకుల్లో కూడా అవగాహన పెరిగి మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ఏడాది నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 5000 విగ్రహాలను ప్రతిష్ఠించగా ఇందులో 800 మేర మట్టి విగ్రహాలే ఉన్నాయి. ఈ సారి సంఖ్య మరింత పెరుగుతుందని చెబుతున్నారు.

**-చవితి సందడి**

వినాయకచవితి సందర్భంగా జిల్లాలో విగ్రహాలు ఊపందుకున్నాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని ప్రాంతాలు మినహా మిగతా చోట్ల మండలపాలు సిద్ధమయ్యాయి. అలాగే పత్రి, పూజ సామగ్రి అమ్మకాలతో పలుచోట్ల మంగళవారం నుంచే సందడి నెలకొంది.

**-వినాయక మండపాలకు ఉచిత విద్యుత్**

పోలీసుశాఖ అనుమతితో నిర్వహించే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం సమకూరుస్తున్నారు. మండప నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకుంటే దాని ఆధారంగా విద్యుత్ శాఖ కనెక్షన్ ఇస్తుందని ఉత్సవతి తెలిపారు. సౌండ్ సిస్టంకు మాత్రం చార్జీ చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**టిఎల్ఎం మేళా ప్రారంభం**

చింతలపాలెం ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) : విద్యార్థులు చదువుపై ఆసక్తి కనబరిచి, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవడానికి టిఎల్ఎం ముఖ్యమైన సాధనమని మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ అన్నారు. చింతలపాలెం మండలం లో ప్రాథమిక స్థాయి పాఠశాలల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను మండల ఎమ్మార్సీ భవనంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, ఉపాధ్యాయులు తరగతి గదుల్లో వివిధ రకాల బోధనా పరికరాలను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ఉపయోగించాల్సిన అవసరం ఉందని సూచించారు. టిఎల్ఎం ద్వారా క్లిష్టమైన పాఠాలను సులభతరం చేసి, విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే విధంగా బోధించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. అతి తక్కువ ఖర్చుతో తయారు చేయబడి పిల్లలు కూడా వాడుకోవడానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ప్రాథమిక ఆసుపత్రి పునరుద్ధరించాలి

**పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేత**



**చండూరు ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి):**

చండూర్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థలోకు వచ్చి కృంగిపోయి కోల్పోయే ప్రమాదంలో ఉన్నది. మొత్తం పగుళ్లతో నిండి పాములు విషపురుగులకు నిలియంగా మారింది. ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ భవనాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ పరిశీలించి తక్షణమే మార్చాలని కూడా చెప్పారు. అయినా ప్రక్షాళన లేదు. కావున ప్రజలు ఇబ్బందుల రిత్య ప్రజా ప్రయోజనాల కోసం తక్షణమే వేరే చోట మార్పు చేసి ఉన్న చోటనే భవనాన్ని కూల్చివేసి 30 పడకల ఆసుపత్రి గా పునరుద్ధరణ చేయాలని. పలువురు బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. అలాగే ఆస్పత్రి సిబ్బంది కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచిగా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, జిల్లా నాయకులు కళ్లెం సురేందర్ రెడ్డి, తడకమల్ల శ్రీధర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, పార్టీ కార్యదర్శులు ముష్టిపల్లి జీవన్ బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిపోల వెంకట తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు మట్టి వినాయక ప్రతిమ బహుకరణ

**కుమ్మర్లకు ఉచితంగా మట్టిని అందించాలని కోరిన సంఘం నేతలు**

నల్లగొండ ఆగస్టు 26, (ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి తెలంగాణ కుమ్మరి సంఘం నల్గొండ జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమను బహుకరించారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ను కలిసిన కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగదారి వెంకటేశ్వర్లు, నిమ్మగోటి శ్యాం ప్రసాదు లు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాన్ని అందజేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా వ్యాప్తంగా కుమ్మర్లకు మట్టి పాత్ర తయారీ కోసం ఉచితంగా మట్టిని అందించాలని కోరారు. కొన్నిచోట్ల మట్టిని తీసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కలెక్టర్ కు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# మట్టి గణపతి విగ్రహాములను పంపిణీ కార్యక్రమం

**వీధి కుక్కల నియంత్రణపై అవగాహన సదస్సు**

**సామూహిక రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం**

**చందూరు ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి):**




చందూరు మున్సిపాలిటీ కార్యాలయము నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాములను పంపిణి చేయడం జరిగింది. ఈ విగ్రహాల పంపిణి కార్యక్రమము మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం అద్వర్యం లో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశముల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పశుసంవర్ధక శాఖ వారి ఆద్వర్యంలో "వీధి కుక్కల నియంత్రణపై అవగహన, సాముహిక రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము ను" (4) పాఠశాలల్లో అనగా సన్ షైన్, కస్తూరిబా గాంధీ, అంగడిపేట ప్రైమరీ స్కూల్, గీతా విద్యాలయము నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ వీధి కుక్కలతో అందరు జాగ్రత్తగా ఉండాలని, వీధి కుక్కలు గుంపులుగా ఉన్నప్పుడు ఒంటరిగా వెళ్ళకూడదు అని, మీ యొక్క పెంపుడు కుక్కలను బయటకు వెళ్లకుండా చూడాలని, ఆరు బయటకు తీసుకువస్తే వారి సంరక్షణలోనే తీసుకువెళ్లాలి, అలా బయటికి వదిలితే వీధి కుక్కులకు ఉన్న రేబిస్ వ్యాధి మీ పెంపుడు కుక్కలకు సోకి దాని నుండి మీకు రేబిస్ వ్యాధి రావడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ దారి వెంట నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు కుక్కలకు దూరంగా వెళ్ళాలి అని, కుక్కలు కరిచిన వెంటనే సబ్బుతో కరిచిన దగ్గర శుభ్రం చేసుకొని 24 గంటలలోపు రేబిస్ ఇంజక్షన్ వేసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం గారు కస్తూరిభా గాంధీ స్కూల్ నందు మద్యాహ్నం భోజనమును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ హెడ్ మాస్టర్స్, టీచర్స్, కార్యాలయ వార్డ్ ఆఫీసర్స్ జి. యదయ్య, బి. సాయిరామ్,పి. విజయ్ కుమార్, ఏమ్. అరవింద్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, స్కూల్ విద్యార్థులు, బిల్ కల్లెక్టర్స్ పాల్గొనడం జరిగింది.

# ఖరీదైన కార్లో రాత్రి సమయంలో మేకలు దొంగతనాలు

**అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ చేసిన జిల్లా పోలీసులు**

**మొత్తం 26 కేసులు 200 పైగా మేకలు**

**జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్**

**నల్గొండ ఆగస్టు 26(ప్రజా జ్యోతి)**

గత కొంతకాలంగా జిల్లాలో గొర్రెలు మరియు మేకలు దొంగతనానికి పాల్పడం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగతనానికి




పాల్పడుతున్న నేరస్థులపై నిఘా ఉంచమని ఎస్పీ తెలిపారు. మేకలు దొంగతనం చేయడానికి చాలా పెద్ద స్కెచ్ వేశారు. పగలు కరుదైన కారులో తిరుగుతూ రాత్రి సమయంలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న 16 మంది దొంగల ముఠాను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ వెల్లడించారు వివరాలు ఇలా ఉన్నాయి. కొంతకాలంగా నల్గొండ జిల్లాలో మేకలు గొర్లు జరుగుతున్నాయని. వివిధ పోలీస్ స్టేషన్లో బాధితులు ఇచ్చే ఫిర్యాదు మేరకు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక కారు తప్పించుకోవడానికి ప్రయత్నించగా వెంబడించి దాన్ని పట్టుకున్నరు. ఇద్దరు మహిళలు ఉన్నారు ఫింగర్ ప్రింట్స్ సహాయంతో వేరు పాత నేరస్తులని మేకల దొంగతనం కేసులో




ఉన్నారని తేలింది. నిందితులు సంపంగి వెంకటేశం, వేంరెడ్డి శ్రీనివాసరెడ్డి, సంపంగి శారద, వరుకుప్పల రవి, గండిపేట శివకుమార్, అమ్మలూరి విజయ్ ,వరికుప్పల రాజు, లింగాల అశోక్ ,ఉండడం కళ్యాణి కోటేష్, కనుకుల బేబీ వీరు నాలుగు ముఠాలుగా ఏర్పడి 26 దొంగతనాలు దాదాపు 200 మేకలు ఎత్తుకెళ్లారని ఎస్పీ వెల్లడించారు. ఈ దొంగతనాలను పట్టుకున్న ఇన్వెస్టిగేషన్ వారిని అభినందించిన ఎస్పీ.

# గణేష్ ఉత్సవాల నిర్వహణ కమిటీ వారు కచ్చితంగా పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి ఎస్ఐ పి.బాబు

**మఠంపల్లి ఆగస్టు 26 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వినాయక చవితి సందర్భంగా పోలీసు వారి సూచనలు చేశారు.ప్రతి గ్రామంలోని గణేష్ కమిటీ ఆర్గనైజర్స్ వారు పోలీస్ ఆన్లైన్ పోర్టల్ వివరాలు నమోదు చేసుకోవాలిని,గణేష్ మండపం పెట్టిన ప్రదేశాన్ని పోలీసు వారి సహకారంతో జియో టాకింగ్ చేసుకోవాలి,విగ్రహం ప్రతిష్ఠించిన దగ్గర నుండి నిమజ్జనం వరకు కూడా కమిటీ సభ్యులు మండపంలోని పడుకోవాలి,మండపంలో స్వామివారి లడ్డును జాగ్రత్తగా కమిటీ వారు చూసుకోవాలి,ఎట్టి పరిస్థితుల్లో కూడా మండపం దగ్గర డిజెలు పెట్టి శబ్ద కాలుష్యం చేయవద్దు అని,గాలివానకు మండపం పడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని,మండపం వైపు విగ్రహం దగ్గరికి పశువులు రాకుండా చూసుకోవాలి మండపం దగ్గరికి గుర్తు తెలియని వ్యక్తులు అనుమానితులు ఎవరు వచ్చిన కూడా వెంటనే పోలీసువారికి తెలియజేయాలని మండపం కట్టిన దగ్గర ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంగా ప్రక్కదారి చూపించాలి మరియు ఏర్పాటు చేసుకోవాలి కమిటీ వారు స్వామి వారి ప్రతిష్ట దగ్గర నుండి నిమజ్జనం వరకు కూడా నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి పూజలకు వచ్చేటువంటి మహిళలకు భక్తులకు



ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు జరగకుండా కమిటీ వారు జాగ్రత్తగా ఏర్పాట్లు చూసుకోవాలి అని అన్నారు.అంతేకాకుండా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా కూడా వెంటనే మఠంపల్లి పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై బాబు అన్నారు.

# సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షుడిగా అంతటి విజయ్ కుమార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ లక్ష్మీ బాలాజీ జ్యువెలర్స్ అధినేత అంతటి విజయ్ కుమార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శిగా మన్యం సింహాద్రి, కోశాధికారిగా బోర్లే మధుసూదన్ లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ మాట్లాడుతూ జ్యువెలర్స్ యజమానులు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు గుణగంటి రాములు, అంతటి రాములు, చికూరి వెంకన్న సన్స్, బోనగిరి పవన్, ఉపేందర్, అంతటి కృష్ణ, శ్రీనివాస్ చారి, ఆకుల రాజేష్, మామిడి హరీష్, సతీష్ రెడ్డి, కాంచనపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి

**చివ్వెంల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**

చివ్వెంల మండలం గుంజలూరు గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫార్మ్ నందు పనిచేసే వ్యక్తి ఉప్పల సుశాంత్ తండ్రి నర్సింహా రావు తన సొంత గ్రామం జగన్నాయకపురం,కాకినాడ టౌన్ ఆంధ్రప్రదేశ్ 25- 08- 2005 రాత్రి 10:30 గంటల సమయం బయలుదేరే క్రమంలో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి తల్లి ఉప్పల కామేశ్వరి ఫిర్యాదు మేరకు చివ్వెంల యస్ ఐ వి.మహేశ్వర్ కేసు నమోదు చేశారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా తగ్గుతున్న వరద ప్రవాహం

**14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల**

**ప్రాజెక్టు నీటిమట్టం 586 అడుగులకు చేరుకుంది**

**నాగార్జునసాగర్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు,మంగళవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 12 గేట్లు మూసి 14 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,160,935,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,160,935, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590,అడుగులు,ప్రస్తుతం 586.00 అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450

**,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థ్యం,**

300.3200,కలిగి ఉంది,ప్రాజెక్టు 14 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి107,520,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.విడుదల అవుతుండగా, ప్రాజెక్ట్ కుడి కాలువ నుంచి 9387, క్యూసెక్కులు,ఎడమ కాలువ కాల్వ ద్వారా, 8807,క్యూసెక్కులు,ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 32,521వేల క్యూసెక్కులు,ఎస్ ఎల్ బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.



# లయన్స్ క్లబ్,విశ్వకర్మ విద్యా విభూషణ్ జాతీయ పురస్కారాలకు ఎంపికైన డా. శ్రీనివాసాచారి

**చండూరు ఆగస్టు 26(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రానికి చెందిన డా. ఇడికోజు శ్రీనివాసాచారి కి రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోనున్నారు సాహిత్య రంగం, విద్యా సేవా రంగం, పరిశోధనలో విశిష్టమైన కృషి చేసి తెలుగు లోకానికి గొప్ప సేవలు అందిస్తున్న డా. ఇడికోజు శ్రీనివాసాచారి వరుసగా రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ ఆధ్వర్యంలో తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా, ఆగస్టు 31, 2025న హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న "శతాధిక (100) కవుల ఘన సన్మాన మహోత్సవం" లో డా. శ్రీనివాసాచారి గారిని సాహిత్యానికి, కవిత్వానికి చేసిన విశేష కృషికి గాను ఘనంగా సత్కరించనున్నారు. ఈ మహోత్సవానికి ప్రముఖులు, సాహితీవేత్తలు, లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు హాజరుకానున్నారు.అలాగే, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక దార్మిక కళా పరిషత్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 525/2016) ఆధ్వర్యంలో తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వహిస్తున్న "శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం - 2025" లో కూడా డా. ఇడికోజు శ్రీనివాసాచారి ని విద్యా, సాహిత్య రంగాలలో చేసిన అమూల్యమైన కృషికి గాను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 21, 2025న హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాలో జరగనుంది. విద్యావేత్తగా, సాహిత్య విమర్శకుడిగా,పరిశోధకుడిగా డా. ఇడికోజు శ్రీనివాసాచారి ఇప్పటికే అనేక గ్రంథాలు రచించారు. ప్రత్యేకంగా తెలుగు జానపద గిరిజన సాహిత్యం, ఆధునిక తెలుగు కవిత్వంపై లోతైన పరిశోధనలతో, సమగ్ర సమీక్షలతో , పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు విద్యా సేవలో గుర్తింపు పొందారు. ఉపన్యాసకుడిగా అనేక సదస్సుల్లో పాల్గొని తెలుగు సాహిత్యాన్ని విస్తృత స్థాయిలో పరిచయం చేస్తున్నారు.డా. శ్రీనివాసాచారి కి ఒకేసారి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించడం తెలుగు విద్యావర్గాల్లో,సాహిత్యవర్గాల్లో ఆనందాన్ని కలిగించింది. ఆయనను సత్కరించనున్న రెండు మహోత్సవాలకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

